## క్లుప్తంగా

### నిష్పక్షపాతంగా రీ సర్వే



జిల్లుండలో భూములను పరిశీలిస్తున్న ఆర్డీఓ భరత్‌నాయక్

కంచిలి: నిష్పక్షపాతంగా రీ సర్వే ప్రక్రియ చేపడుతున్నట్లు పలాస ఆర్డీఓ భరత్‌నాయక్ పేర్కొన్నారు. ముండ్ల పంచాయతీ జిల్లుండ గ్రామంలో రీ సర్వేపై గురువారం నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. రీ సర్వే జాబితాలను ప్రచురణ చేసి రైతులకు వివరించారు. అంతకుముందు భూములను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.హైమావతి, సర్పంచ్ రామచంద్రప్రధాన్, ఆర్‌డీటీ సునంద, సర్వేయర్ నాగేశ్వరరావు, ఆర్.ఐ.అపర్ణ, వీఆర్‌ఓ కిరణ్, వి.ఎస్.షణ్ముఖ పాల్గొన్నారు.

### అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి సాయం



నగదు అందజేస్తున్న కేపీఎం గల్ఫ్ ఫౌండేషన్ సభ్యులు

ఇచ్ఛాపురం రూరల్: కేదారిపురం గ్రామానికి చెందిన నిరుపేద నర్సింగ్ శెట్టి పూరిల్లు ఇటీవల అగ్ని ప్రమాదంలో బూడిదైంది.కుటుంబ సభ్యులు కట్టుబట్టలతో రోడ్డునపడ్డారు. వీరి పరిస్థితిని గమనించిన అదే గ్రామానికి చెందిన కేపీఎం గల్ఫ్ ఫౌండేషన్ ప్రతినిధులు స్పందించి గురువారం బాధిత కుటుంబానికి రూ.10 వేలు అందజేశారు.

### వలసల నివారణకే 'ఉపాధి'



పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ పుష్ప

ఇచ్ఛాపురం రూరల్: గ్రామాల్లో వలసలను నివారించేందుకే ఉపాధి పనులు చేపడుతున్నట్లు ఎంపీపీ బోర పుష్ప అన్నారు. గురువారం టి.బరంపురం పంచాయతీలో ఉపాధి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కారంగి త్రినాథ్‌రెడ్డి, ఉపాధి ఏపీవో పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### జగనన్న గోరుముద్దతో పౌష్టికాహారం



విద్యార్థులతో కలసి భోజనం చేస్తున్న సీడాప్ చైర్మన్ శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి

ఇచ్ఛాపురం రూరల్: సర్కారు బడుల్లో జగనన్న గోరుముద్ద కార్యక్రమంతో విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం లభిస్తోందని సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం కొత్త శాసనాం ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలసి భోజనం చేశారు. ప్రధానోపాధ్యాయుడు చిరంజీవిరావును కలిసి పాఠశాల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.

### పక్కాగా స్వామిత్వ సర్వే



చాకిపల్లిలో సర్వే పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ ఐ.వి.రమణ

టెక్కలి: స్వామిత్వ సర్వే పక్కాగా నిర్వహించాలని డీఎల్‌పీఓ ఐ.వి.రమణ సిబ్బందికి సూచించారు. టెక్కలి మండలం చాకిపల్లి పంచాయతీలో నిర్వహిస్తున్న స్వామిత్వ సర్వేను గురువారం పరిశీలించారు. గ్రామంలో ఎటువంటి పత్రాలు లేకుండా ఉన్న నివాస యోగ్యాలకు స్వామిత్వ సర్వే ద్వారా ఇంటి హక్కుతో పాటు బ్యాంకుల్లో రుణ సదుపాయం పొందేలా ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రరావు, వీఆర్‌ఓ జనకమోహన్ పాల్గొన్నారు.

### మూలిపాడులో ఉపాధి పనులు ప్రారంభం



మందస: మూలిపాడు పంచాయతీలో గురువారం ఉపాధి పనులు ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, సర్పంచ్ గుసిరి వెంకటరావు, ఎంపీడీఓ వాయలపల్లి తిరుమలరావు, పార్టీ నాయకులు దట్టి సీలయ్య, బైలాడు చైని, గుసిరి నాగేశ్వరరావు, తెలుకుల గురుమూర్తి, దుర్యోధన సాహు, ఫీల్డ్ అసిస్టెంట్ మురళీ పాల్గొన్నారు.

# సుదీర్ఘ నిరీక్షణకు తెర



టెక్కలిలో హుదూద్ ఇంటి పత్రాల పంపిణీకి హాజరైన లబ్ధిదారులు

- టెక్కలిలో హుదూద్ లబ్ధిదారులకు ఇంటి పత్రాలు పంపిణీ
- గతంలో ఊరించి వదిలేసిన టీడీపీ సర్కారు
- జగనన్న ప్రభుత్వంలో సొంత ఇళ్లు దక్కడంతో ఆనందంలో లబ్ధిదారులు



ఇంటి మంజూరు పత్రంతో మహాపాత్రో ప్రసన్నకుమార్

టెక్కలి : దశాబ్ద నిరీక్షణకు తెరపడింది. ఎట్టకేలకు హుదూద్ ఇళ్లు దక్కడంతో లబ్ధిదారుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. కూలి పనులు చేసుకుంటూ ఎన్నో ఏళ్లుగా కుటుంబంతో సహా అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న వారికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో విముక్తి కలగడంతో వారంతా సంతోషం వ్యక్తం చేశారు. టెక్కలిలో అనేక సంవత్సరాలుగా ఊరిస్తున్న హుదూద్ ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు గురువారం అందజేశారు. టెక్కలి తహసీల్దారు కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమార్, వైఎస్సార్ సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై లాటరీ విధానంలో ఇంటి పత్రాలను అందజేశారు. లబ్ధిదారులతోనే చీటీలు తీసి ఇళ్లు కేటాయించారు. ప్రస్తుతానికి టెక్కలి మండలంలో 90 మందికి ఇంటిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎ.సరోజనమ్మ, వైస్ ఎంపీపీ ఎం.కిషోర్, పీఏసీఎస్ చైర్మన్ ఎస్.సత్యం, తహసీల్దారు కె.ప్రవల్లిక, హౌసింగ్ అధికారులు కె.అప్పారావు, డి.నర్సింగరావు, సంగమేశ్వరరావు, నాయకులు పి.హేమలత, ఎన్.శంకర్, వి.శ్రీధర్‌రెడ్డి, ఎ.రవికుమార్, జి.అప్పలరెడ్డి, యు.విశ్వనాథం, పి.రమణబాబు, డి.రంగబాబు, ఎన్.సోమేశ్వరరావు, కె.పార్వతి, డి.పోలయ్య, డి.శ్రీనివాస్, ఆర్.మురళీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అద్దె బాధలు తప్పాయి



రిక్షా కార్మికుడిగా వచ్చిన డబ్బులతో నాతో పాటు నా భార్య, ఇద్దరు పిల్లలతో జీవనం సాగిస్తున్నాం. సొంత ఇల్లు లేక అద్దె ఇంట్లో రూ.2500 చెల్లించాల్సి వచ్చేది. ఇప్పుడు హుదూద్ ఇల్లువచ్చింది. ఈ ప్రభుత్వంలో సొంతింటి కల నెరవేరింది.

– తలగాన మురళి, రిక్షా కార్మికుడు, టెక్కలి

## మత్స్యకారులకు అండగా జగనన్న ప్రభుత్వం



టెక్కలి: చెరువులో చేప పిల్లలను విడిచిపెడుతున్న సమన్వయకర్త దువ్వాడ వాణి

టెక్కలి: మత్స్యకారుల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో 40 శాతం రాయితీతో స్వదేశీ మత్స్యకారుల కోసం ప్రభుత్వం మంజూరు చేసిన చేప పిల్లలను గురువారం టెక్కలి కండ్రవీధిలోని చెరువులో విడిచిపెట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ అట్ల సరోజనమ్మ, సర్పంచ్ గొండేల సుజాత, ఇన్‌చార్జి ఎంపీడీఓ హెచ్.వి.రమణమూర్తి, ఎఫ్‌డీఓ ధర్మరాజు పాత్రో, నాయకులు జి.అప్పలరెడ్డి, జగన్నాథ స్వదేశీ మత్స్యకారుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి: మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని జెడ్పీటీసీ పాల వసంత రెడ్డి అన్నారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో స్వదేశీ మత్స్య సహకార సంఘం పరిధిలోని చెరువుల్లో చేపపిల్లలు విడిచిపెట్టారు. కార్యక్రమంలో టెక్కలి ఎఫ్‌డీఓ ధర్మరాజు పాత్రో, అనంతు హన్నురావు, మండల భాస్కరావు, వాసు, మండల మిట్టి గాయత్రీ నారాయణ, చిన్నబాబు, కృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సంతబొమ్మాళి: చేపపిల్లలను చెరువులోకి విడిచిపెడుతున్న జెడ్పీటీసీ వసంతరెడ్డి

# కౌన్సిల్ అంటే తమాషాగా ఉందా?

- టౌన్ ప్లానింగ్ అధికారులపై వైస్‌చైర్పర్సన్ ఆగ్రహం



చెరువులో ఆక్రమణలు తొలగించాలని చైర్‌పర్సన్, కమిషనర్లకు ఫిర్యాదు చేస్తున్న స్థానికులు

ఇచ్ఛాపురం: మున్సిపల్ కౌన్సిల్ సమావేశం అంటే తమాషాగా ఉందా..? అంటూ మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్-2 లాబాల స్వర్ణమణి టౌన్‌ప్లానింగ్ అధికారి సీహెచ్‌వి నారాయణరావుపై మండిపడ్డారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మందిరంలో గురువారం చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ పట్టణంలో చాలా నిర్మాణాలు నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నా అధికారులు పర్యవేక్షించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొటేరు బంద చెరువు ఆక్రమణలపై చర్యలు చేపట్టాలని కోరారు. గతంలో 15వ ఆర్థిక సంఘంలోని రూ.45 లక్షలతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కౌన్సిల్ ఆమోదం తెలిపినా ప్రభుత్వం నుంచి ఆమోదం లభించలేదని, ఈ నిధులను అన్నివార్డులకు సమానంగా కేటాయిస్తున్నట్లు చైర్‌పర్సన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్-1 ఉలాల భారతిదివ్య, కమిషనర్ ఎన్.రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బెల్లుపడలో కొటేరుబంద చెరువులో సుమారు 11 ఎకరాలు ఆక్రమణలకు గురయ్యాయని, వాటిని తొలగించాలని గ్రామపెద్దలు మున్సిపల్ చైర్‌పర్సన్ పిలకరాజలక్ష్మి, మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందించారు.

# పనులు జరుగుతుంటే కొర్రీలా?



మున్సిపల్ చైర్మన్ గిరిబాబు

కాశీబుగ్గ: ఎన్నడూ లేని విధంగా రోడ్డు పనులు జరుగుతుంటే కొర్రీలు పెట్టడం సరికాదని పలువురు కౌన్సిలర్లు అన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశ మందిరంలో చైర్మన్ బి.గిరిబాబు అధ్యక్షతన గురువారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో జంటపట్టణాలను కలిపే కేటీ రోడ్డు పనులు ఆలస్యంగా జరిగినందుకు వ్యాపారులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారంటూ కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ డిసెంట్ నోట్ పెట్టారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు మీసాల సురేష్‌బాబు, బోర బుజ్జి, కౌన్సిలర్లు గుజ్జు జోగారావు, దుర్గాశంకర్‌పండా, పప్పల ప్రసాద్, కోఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్, ప్రతిపక్షనేత వజ్జ బాబూరావు , కమిషనర్ నాగేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సామాజిక భవనం నిర్మించాలని వినతి



మంత్రి సీదిరికి వినతిపత్రం అందిస్తున్న కుల పెద్దలు

కాశీబుగ్గ: పలాస మండలం బొడ్డపాడులో యాదవ కుల సామాజిక భవనం నిర్మించాలని కులపెద్దలు కోరారు. ఈ మేరకు మంత్రి సీదిరి అప్పలరాజును ఆయన స్వగృహంలో కలిసి గురువారం వినతపత్రం అందజేశారు.

దీనిపై మంత్రి స్పందిస్తూ భవనాన్ని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బొడ్డపాడు సర్పంచ్ తామాడ మదన్, ఎంపీటీసీ మద్దిల పాపారావు, మాజీ ఎంపీటీసీ మద్దిల రామారావు, యాదవ కులపెద్దలు మద్దిల చినబాబు, అప్పలస్వామి, సోమయ్య, తాతారావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్తంగా..

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ ఎస్.వివేకానంద ఒక ప్రకటనలో తెలిపారు. జంట పట్టణాలను కలిపే కేటీ రోడ్డు విస్తరణలో భాగంగా పలాస పట్టణం, సూదికొండ, అన్నపూర్ణ ఆశ్రమం, టోల్‌గేట్, మొగిలిపాడు, శాసనాం ప్రాంతాలకు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

### సీఆర్‌పీఎఫ్ జవాన్ మృతి



ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తున్న దృశ్యం

టెక్కలి రూరల్: స్థానిక అయ్యప్పనగర్‌కు చెందిన సీఆర్‌పీఎఫ్ జవాన్ మట్ట సోమయ్య(55) అనారోగ్యంతో మృతిచెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమయ్య మేఘాలయలో సీఆర్‌పీఎఫ్ జవాన్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. కొద్ది రోజులుగా ఆరోగ్యం బాగా లేకపోవడంతో టెక్కలిలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందారు. స్వగ్రామంలో ప్రభుత్వ లాంఛనాలతో సోమయ్య అంత్యక్రియలు నిర్వహించారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

### వాహనం ఢీకొని వృద్ధుడికి తీవ్ర గాయాలు

కాశీబుగ్గ: పారసాంబ సమీపంలో జాతీయ రహదారిపై గురువారం రాత్రి రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వృద్ధుడు తీవ్ర గాయాల పాలయ్యాడు. విషయం తెలుసుకున్న నేషనల్ హైవే అంబులెన్స్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని వృద్ధుడికి ప్రథమ చికిత్స అందించి అనంతరం పలాస ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలించారు. బాధితుడి వివరాలు తెలియాల్సి ఉంది.

### ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ఇచ్ఛాపురం : ఆంధ్ర బాప్టిస్ట్ చర్చి అధ్యక్షుడు ప్రత్తి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని పాస్టర్స్ కుటుంబాలు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. బిషప్ డీఎస్‌వీఎస్ కుమార్ క్రీస్తు సందేశాన్ని వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్, పాస్టర్స్ ఫెలోషిప్ నియోజకవర్గ అధ్యక్షుడు డి.ఏలియా, కార్యదర్శి పి.నాగేశ్వరరావు, ఎస్ పాణి, షాలేమ్, ఎస్.సుందర్‌రాజు, బిమ్మె బెహర పాల్గొన్నారు.

### సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

కవిటి: గ్రామస్థాయిలో సీసీ రోడ్ల నిర్మాణంలో ప్రభుత్వం సముచిత ప్రాధాన్యం కల్పిస్తోందని ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. లండారపుట్టుగ పంచాయతీ కొత్తపుట్టుగలో గురువారం రూ.15లక్షల జిల్లాపరిషత్ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, మాజీ ఎంపీపీ నర్తు చామంతి, నర్తు శివాజీ, నర్తు అశోక్, నర్తు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### ఇళ్ల లబ్ధిదారులకు ఉచిత విద్యుత్ మీటర్లు



సోంపేట: పలాసపురం సచివాలయం పరిధిలోని జగనన్న కాలనీ లబ్ధిదారులకు సర్పంచ్ తడక జోగారావు గురువారం ఉచిత విద్యుత్ మీటర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచితంగా ఇళ్ల స్థలాలు అందివ్వడమే కాకుండా గృహ నిర్మాణానికి మౌలిక వసతులు కల్పించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో లైన్‌మేన్ దేవరాజు, పార్టీ నాయకులు బి.రాజశేఖర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటింటా సంక్షేమ ఫలాలు

వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని వక్తలు పేర్కొన్నారు. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల పరిధిలో సచివాలయాల వద్ద గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి లబ్ధిదారుల వివరాలను వెల్లడించారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు. - సాక్షి నెట్‌వర్క్



కవిటి: ఆర్.కరాపాడులో పార్టీ జెండా ఎగరేస్తున్న సమన్వయకర్త పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు



కోటబొమ్మాళి: హరిశ్చంద్రపురంలో బోర్డును ఆవిష్కరిస్తున్న కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు



సంతబొమ్మాళి: నౌపడ-2 సచివాలయం వద్ద పార్టీ జెండాను ఎగురవేస్తున్న జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి తదితరులు



మందస: భోగాపురంలో పథకాల బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



కంచిలి: జాడుపూడి సచివాలయంలో పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు



సోంపేట: గొల్లగండి సచివాలయం వద్ద మాట్లాడుతున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్



వజ్రపుకొత్తూరు: బెండిలో పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న వెంకటరావు దొర, ఎంపీడీఓ ఈశ్వరమ్మ



టెక్కలి: బొరిగిపేటలో ఇంటింటా ప్రచారం చేస్తున్న మండల కన్వీనర్ హరి, జేసీఎస్ ఇన్‌చార్జి మోహన్, చింతాడ గణపతి



టెక్కలి: నరసింగపల్లిలో ప్రచార కిట్లు అందజేస్తున్న సర్పంచ్‌లు జయమోహన్, రాకేష్, మండల కన్వీనర్, జేసీఎస్ ఇన్‌చార్జి



నందిగాం: హర్షబాడలో ప్రగతి బోర్డులను ఆవిష్కరిస్తున్న మండల కన్వీనర్ టి.ఫల్గుణరావు, జేసీఎస్ ఇన్‌చార్జి జద్యాడ జయరాం, సర్పంచ్ ఎం.కృష్ణారావు



పలాస: లొత్తూరు పంచాయతీలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు



కాశీబుగ్గ: పురపాలక సంఘంలో 14, 15, 16వ వార్డుల పరిధిలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు

## అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు

నందిగాం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు.

నందిగాం మండలం అన్నాపురంలో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి పథకాల లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సంపతిరావు రాఘవరావు, డాక్టర్ దువ్వాడ హైందవి మోహన్, బార్నాన బాబురావు, ఆర్.కూర్మారావు, మడపాల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



పథకాల బుక్‌లెట్ అందిస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి

### వందేళ్ల నాటి మర్రిచెట్టు దగ్ధం



కాలిపోయిన మర్రి వృక్షం

వజ్రపుకొత్తూరు రూరల్: బెండి గ్రామదేవత కాశీమాత ఆలయం వద్ద ఉన్న సుమారు 100 ఏళ్ల నాటి చరిత్ర కలిగిన భారీ మర్రి వృక్షం దగ్ధమైన ఘటన గురువారం చోటుచేసుకుంది. మహిళలు అమ్మవారికి పూజలు చేసి దీపాలు పెట్టడంతో ప్రమాదవశాత్తు చెట్టు ఊడలకు తగలడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. నిప్పులు చెట్టుపైకి వ్యాపించి కొమ్మలు, ఊడలు ఆహుతయ్యాయి. కాశీబుగ్గ అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపుచేశారు.

### రైల్వే ట్రాక్ పనులతో స్తంభించిన ట్రాఫిక్

టెక్కలి రూరల్: నౌపడ రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే గేటు వద్ద గురువారం ట్రాక్ మరమ్మతుల చేపట్టడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నౌపడ రైల్వే ట్రాక్ మరమ్మతులతో పాటు నిర్వహణ పనులు, నూతన ట్రాక్ ఏర్పాటు చేస్తున్నందున టెక్కలి నుంచి నౌపడ, పూండీ వెళ్లే వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది.

### ఖోఖో క్రీడాకారులకు అభినందనలు



క్రీడాకారులను అభినందిస్తున్న స్థానికులు

ఇచ్ఛాపురం: ఇటీవల ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 33వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ ఖోఖో టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన మున్సిపల్ బాలికోన్నత పాఠశాల జట్టుకు గురువారం ఇచ్ఛాపురం మున్సిపల్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో అభినందన సభ నిర్వహించారు. సీఐ ఆర్‌సీహెచ్ ఈశ్వర్‌చంద్రప్రసాద్, సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎ గగణకుమారి, 9వవార్డు కౌన్సిలర్ బి.జగన్నాథం, బత్తుల వెంకటరమణ, బత్తిన నాగరాజు, విజయ్‌కుమార్, పాఠశాల సిబ్బంది విజయ, సత్యనారాయణ, పీఈటీలు లత, ధర్మరాజు, వజీర్ అహ్మద్ పాల్గొన్నారు.